# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 2018)
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
## పార్టు - ఎ & బి

తరగతి : 10 ] ( గరిష్ఠ మార్కులు : 40 ) [ సమయం : 2-45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ, బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నాపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు, జవాబులు రాయడానికి 2–30ని. సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నాపత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 30 ] పార్ట్ – ఎ [ సమయం : 2–15 ని॥

అవగాహన ప్రతిస్పందన : (31 మార్కులు)

1. ఈ కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి 1×4 = 4

నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్

(లేదా)

[ Turn Over

తన చూపంబుధి మీదఁ జాచిశ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం

చిన చంచద్భుజముల్ సముత్కట కటీసీమంబులన్ బూన్చితోఁ

కధిన వీభోకి ఁబెంచి యంఘ్రు లిటియంగాఁబెట్టి బిట్టాది గ్ర

క్కున నక్కొండ యదంగఁ ద్రొక్కిపయికింగుప్పించి లంఘించుచోన్

2. ఈ కింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి భావము రాయండి. 1×4 = 4

మా సర్దారుడు తొందరన్ బడి.........................................

...................................................................

...................................................................

....................................... నీ కనులయందున్ దాల్మిసారింపుమీ!

(లేదా)

సురుచిరతారకాకుసుమశోభి.....................................

...................................................................

...................................................................

.............................................. పశ్చిమదిక్తటంబునన్.

**ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4×1 = 4

ఈ పనిలో ఎందరో స్త్రీలను కలిశాం. వాళ్ళతో మాట్లాడటమే పెద్ద ఉత్సాహంగా ఉండేది. వాళ్ళ అనుభవాలు వింటుంటే ఉద్వేగం కలిగేది. చరిత్రను మాకళ్ళ ముందు పరచిన వారి జీవితాలను వినటం ఈ పనిలో మాకు అన్నిటికంటే ఆనందాన్నిచ్చిన విషయం. సరిదె మాణిక్యాంబగారు "అప్పుడు మా కులం వారిని ఆడవద్దన్నారు. తర్వాత అన్ని కులాల వారిని ఆడవచ్చన్నారు. మా వృత్తి పొలం, జీవనం అన్నీ తీసేసుకున్నారు. ఇప్పుడు అదే జీవనోపాధిగా అన్ని కులాల వాళ్ళు బతుకుతున్నారు". అన్నప్పుడు సంస్కరణోద్యమ రథచక్రాల క్రింద నలిగిన

[ Contd... 3

ఎందరో స్త్రీలు మాకళ్ళ ముందు మెదిలి కన్నీరు కార్చారు. స్త్రీలేమంటున్నారో వినకుండా, స్త్రీలేం కావాలనుకుంటున్నారో పట్టించుకోకుండా సాగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో ఘర్షణ పడి నిగ్గుదేలి కొత్త చరిత్రను సృష్టించిన స్త్రీలు, వీళ్ళందరి అనుభవాలతో చరిత్ర కొత్తగా పరిచయం అయినట్లనిపించింది.

ప్రశ్నలు:

3. రచయిత్రులకు ఉత్సాహం కలిగించినవేవి?

4. పై పేరాలో ఆవేదన వెళ్ళగ్రక్కిన స్త్రీ ఎవరు?

5. సంస్కరణోద్యమ రథచక్రాల క్రింద నలగడం అంటే ఏమిటి?

6. పై పేరాకు తగిన ప్రశ్నను తయారుచేయండి.

## స్వీయరచన : (18 మార్కులు)

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **4×2 = 8**

7. ప్రతిభను తలెత్తనివ్వరు పండితులు – అని ధైర్యంగా చెప్పిన బోయిభీమన్న గారి గురించి రాయండి.

8. "వివేకహీనుడైన ప్రభువును సేవించుటకంటే వనవాసముత్తమం" దీని గురించి వివరించండి.

9. మాతృభావన పాఠ్యభాగ నేపథ్యం వివరించండి.

10. కవి వేటివి గొప్ప రోజులన్నాడు? ఎందుకు? వివరించండి.

**ఈ కింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 10 లేక 31 వాక్యాల్లో జవాబు రాయండి**

**2×5 = 10**

11. కళ్ళకు అమృతపు జల్లులా, మనసుకు ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను విశ్లేషించండి.

(లేదా)

ఆదిమ దశనుంచి ఆధునిక దశ వరకు మనిషి చేసిన అపురూపమైన ప్రయాణాన్ని చక్కగా తెలియజేసిన 'మాణిక్యవీణ' సారాంశాన్ని సొంత మాటలలో వ్రాయండి.

12. మన రాజధాని అమరావతి గొప్పదనం విశ్లేషించండి.

**(లేదా)**

చరిత్ర నిర్మించేందుకు స్త్రీలు చెల్లించిన మూల్యం తలచుకొంటే రచయిత్రుల గుండెలు బరువెక్కడంలోని ఆంతర్యం విశ్లేషించండి.

# 31 (A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 2018)
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
## పార్టు - బి

తరగతి : 10 ]　　　　( మార్కులు : 10 )　　　　[ సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 6 | 7 - 31 | 13 - 32 | | |
| కేటాయించిన మార్కులు | 31 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................................... క్రమ సంఖ్య : ..................................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

---

**భాషాంశాలు : (10 మార్కులు)**　　　　$20 \times \frac{1}{2} = 10$

గీత గీసిన పదానికి సరియైన సమాధానాన్ని బ్రాకెట్లో గుర్తించండి.

13. మన <u>మర్మము</u> లను శత్రువులకు చెప్పకూడదు - అర్థం గుర్తించండి　　( )

ఎ) రహస్యం　　బి) డబ్బు గురించి

సి) ఆలోచన　　డి) తెలివి

14. పూలలోని <u>మధువు</u>ను తుమ్మెదలు సేకరిస్తాయి - అర్థం గుర్తించండి　　( )

ఎ) సువాసన　　బి) పుప్పొడి

సి) తేనె　　డి) అందం

[ Turn Over

15. శరీరంలో <u>మూర్ధము</u>ను ఉత్తమాంగం అంటారు - పర్యాయ పదాలు గుర్తించండి ( )

ఎ) కన్ను, నయనం బి) తల, శిరస్సు

సి) నాసిక, ముక్కు డి) హస్తం, కరం

16. <u>రుగ్మత</u> ఉన్న ఈ సమాజానికి మానవీయ విలువలతో చికిత్స చేయాలి.
- పర్యాయ పదాలు గుర్తించండి. ( )

ఎ) బద్ధకం, నిద్ర బి) ఉదాసీనత, ఉపేక్ష

సి) జబ్బు, రోగం డి) చెడు, కఠినం

17. మానవులు <u>దానవులు</u> గా మారకూడదు - వ్యుత్పత్త్యర్థం గుర్తించండి. ( )

ఎ) దనువు అనే స్త్రీ యందు పుట్టిన వారు

బి) దాన గుణం కలవారు

సి) దానమును తీసుకొనేవారు

సి) దానములను ప్రోత్సహించువారు

18. <u>కేసరములు</u> కలది కావున సింహం అడవికిరాజు - వ్యుత్పత్త్యర్థం గుర్తించండి. ( )

ఎ) సింగం బి) కరివైరి సి) కేసరి డి) కంఠీరవం

19. సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు(వికృతి పదం గుర్తించండి) ( )

ఎ) పడతి బి) మగువ సి) లలన డి) ఇంతి

20. నీతులు చెప్పడం వలన <u>మొరకుడు</u> లోకువ కడతాడు - ప్రకృతిపదం గుర్తించండి. ( )

ఎ) దుర్మార్గుడు బి) దుష్టుడు సి) మూర్ఖుడు డి) కఠినుడు

21. మామిడికి <u>ఫలము</u>లు ఎక్కువ పండితే రైతుకు <u>ఫలం</u> ఎక్కువ ఉంటుంది.
(నానార్థాలు గుర్తించండి) ( )

ఎ) పండు, ప్రయోజనం బి) రుచి, ధనం

సి) తీపి, డబ్బు డి) పూత, పండు

[ Contd... 3

22. స్త్రీ **రత్నము** తన ఆభరణములో **రత్నము**లు ధరించెను (నానార్థక పదం గుర్తించండి) ( )

ఎ) రాయి, విలువ
బి) శ్రేష్ఠమైనది, ఒక జాతిరాయి
సి) బంగారం, రాయి
డి) ఖరీదైనది, వజ్రం

23. **తళుకుంగజ్జెలు** మ్రోగెను (సంధి పేరు గుర్తించండి) ( )

ఎ) నుగాగమసంధి
బి) సరళాదేశసంధి
సి) పుంప్వాదేశం
డి) ఉత్వసంధి

24. చెడుపనులకు మంచి **వారువోరు** – సంధి విడదీయండి. ( )

ఎ) వారు+వోరు
బి) వారు+బోరు
సి) వారు+పోరు
డి) వారున్+వోరు

25. **ప్రతి దినము** పాఠశాలకు రావాలి (ఏ సమాసమో గుర్తించండి) ( )

ఎ) అవ్యయీభావం
బి) షష్ఠీతత్పురుషం
సి) ప్రథమతత్పురుషం
డి) ద్వంద్వం

26. ప్రయత్నిస్తే **సాధ్యంకానిది** లేదు – విగ్రహవాక్యం గుర్తించండి. ( )

ఎ) సుసాధ్యం
బి) దుస్సాధ్యం
సి) అసాధ్యం
డి) అన్నీ సాధ్యమే

27. క్రింది వానిలో ఛందస్సుతో పనిలేని దానిని గుర్తించండి. ( )

ఎ) ఆటవెలది
బి) తేటగీతి
సి) కందం
డి) వచనకవిత

28. "ఆ – యేమీ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా"
– ఇది ఏ పద్యపాదమో గుర్తించండి ( )

ఎ) మత్తేభం
బి) శార్దూలం
సి) చంపకమాల
డి) ఆటవెలది

29. తేటగీతికి ఏ నియమం లేదో గుర్తించండి. ( )

ఎ) యతి బి) ప్రాస

సి) గణం డి) ఛందస్సు

30. అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీటి నిట్టలముగ నిట్టవొడిచె

- (ఏ అలంకారమో గుర్తించండి) ( )

ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష

సి) రూపకం డి) అర్థాంతరన్యాసం

31. యమకాలంకారానికి ఉదాహరణను గుర్తించండి. ( )

ఎ) అదిగోడ. దాని ప్రక్కన నీడ బి) తాడి చెట్టంత పొడవు ఉన్నాడు.

సి) ముఖ చంద్రుడు డి) లేమా! దనుజుల గెలువగ లేమా!

32. ఉన్న దానిని ఉన్నట్లుగా రమ్యంగా వర్ణించి చెబితే ఏ అలంకారమో గుర్తించండి ( )

ఎ) అర్థాంతరన్యాసం బి) దృష్టాంతం

సి) స్వభావోక్తి డి) లాటానుప్రాస